అగ్ని ప్రమాదాలపై అప్రమత్తంగా ఉండాలి



పోస్టర్లను విడుదల చేస్తున్న దృశ్యం

డోన్ టౌన్ : గ్యాస్ వినియోగదారులు, మహిళలు అగ్ని ప్రమాదాలపై అప్రమత్తంగా ఉండాలని అగ్నిమాపక కేంద్రం అధికారి రంగస్వామి గౌడ్, తాలూక వినియోగదారుల రక్షణ సంఘం అధ్యక్షులు ఏఈ నాగరాజు సూచించారు. స్థానిక కార్యాలయంలో ఆదివారం గ్యాస్ వినియోగం, రక్షణ సూత్రాల పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్యాస్ సిలిండర్లపై ముద్రించిన ఏ,బీ,సీడీల గుర్తులు, షీల్, లీకేజీలను పరిశీలించి తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో వినియోగదారుల రక్షణ సంఘం పట్టణ అధ్యక్షుడు దూదేకుల సిద్దయ్య, అగ్నిమాపక సిబ్బంది పాల్గొన్నారు.

మౌలిక వసతులు కల్పిస్తాం

బేతంచెర్ల: ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని, ప్రతి కాలనీలో మౌలిక వసతులు కల్పిస్తామని ఎంపీపీ బుగ్గన నాగభూషణం రెడ్డి, నగర పంచాయతీ చైర్మన్ చలం రెడ్డి తెలిపారు. పబ్లిక్ మరుగుదొడ్లు కావాలని పట్టణంలోని వడ్డేపేట కాలనీ మహిళలు మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డికి విన్నవించిన నేపథ్యంలో ఆదివారం రాత్రి ఎంపీపీ, చైర్మన్ ఆ కాలనీలో పర్యటించారు. మహిళలతో వారు చర్చించారు. మరుగుదొడ్ల నిర్మాణానికి దేవుని బావి దగ్గర స్థలాన్ని పరిశీలించారు. కార్యక్రమంలో మద్దిలేటి స్వామి ఆలయ చైర్మన్ రామచంద్రుడు పాల్గొన్నారు.



వడ్డే పేట కాలనీ మహిళలతో మాట్లాడుతున్న ఎంపీపీ బుగ్గన నాగభూషణంరెడ్డి

మత్తుపదార్థాలకు దూరంగా ఉండాలి

బనగానపల్లె రూరల్ : యువత మత్తు ప్రదార్థాలకు దూరంగా ఉండాలని బనగానపల్లె సీఐ తిమ్మారెడ్డి సూచించారు. ఆదివారం స్థానిక సీఐ కార్యాలయంలో ఐడియల్ యూత్‌మూమెంట్(ఐవైఎం) ఆధ్వర్యంలో ఈ నెల 7వ తేదీ వరకు చేపట్టిన మాదకద్రవ్యాల వ్యతిరేక ఉద్యమానికి సంబంధించిన పోస్టర్లను సీఐ తిమ్మారెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ యువత పెడదారి పట్టకుండా స్వచ్ఛంద సంస్థలు ఇలాంటి కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమన్నారు. మరలిరాదు ఈ జీవితం అనే నినాదంతో యవతను చైతన్య పరుస్తూ ఐవైఎం స్వచ్ఛంద సేవా సంస్థ రాష్ట్ర వ్యాప్తంగా మాదకద్రవ్యాల వ్యతిరేక ఉద్యమం చేపట్టడం సంతోషించ తగిందన్నారు. కార్యక్రమంలో ఐవైఎం రాష్ట్ర కార్యదర్శి షహనూర్ బాషా, స్థానిక అధ్యక్షుడు నబీరసూల్, కార్యదర్శి వలీ, పాశా, హుస్సేన్, మునీర్, సమీర్‌హుస్సేన్, హమీద్ మహబూబ్ తదితరులు పాల్గొన్నారు.

బేకరీల తనిఖీ

డోన్ టౌన్ : పట్టణంలోని పలు బేకరీలను తూనికలు కొలతల శాఖ అధికారి ఖాజా హుస్సేన్ ఆదివారం తనిఖీ చేశారు. నూతన సంవత్సర వేడుకలను పురస్కరించుకొని బేకరి నిర్వాహకులు దుకాణాల ఎదుట షామియానాలు వేసి కేక్‌ల విక్రయాలు చేపట్టారు. న్యూ ఇయర్ కేక్‌ల తూకాల్లో మోసాలకు పాల్పడుతన్నట్లు తెలుసుకున్న ఆయన పాత బస్టాండ్, శ్రీరామ్ థియేటర్ తదితర ప్రాంతాల్లోని బేకరీలపై దాడులు నిర్వహించారు. ఐదు బేకరీల్లో తక్కువ తుకాలు ఉన్నట్లు గుర్తించి కేసులు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు.

ఆలయాభివృద్ధికి విరాళం

బనగానపల్లె రూరల్ : మండలంలోని నందవరంలో వెలసిన శ్రీ చౌడేశ్వరిదేవి ఆలయ అభివృద్ధికి హైదరాబాద్‌కు చెందిన దాట్ల హరిప్రసాద్‌రెడ్డి, లక్ష్మీకల్పన దంపతులు రూ. 50వేలను ఈఓ రామానుజన్‌కు ఆదివారం అందజేశారు. అనంతరం అర్చకులు దాతలను సన్మానించి తీర్థ ప్రసాదాలు ప్రసాదం అందజేశారు.

ఆర్థిక సాయం

కొలిమిగుండ్ల: నెల కిందట రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన బందార్లపల్లె గ్రామానికి చెందిన మక్కల పెద్దిరాజుకు వైద్యులు కాలు పూర్తిగా తొలగించారు. మక్కల పెద్దిరాజుకు పోతి రెడ్డి రామసుబ్బారెడ్డి సేవా ట్రస్ట్ చైర్మన్ పోతిరెడ్డి వెంకటసుబ్బారెడ్డి ఆదివారం కొలిమిగుండ్లలోని ట్రస్ట్ కార్యాలయంలో రూ.15వేలు ఆర్థిక సాయం అందజేశారు. జైపూర్ నుంచి కృత్రిమ కాలు తీసుకొచ్చే ఏర్పాట్లు చేస్తామని చైర్మన్ పేర్కొన్నారు. పెద్దిరాజుకు అన్ని విధాలా అండగా ఉంటామని హామీ ఇచ్చారు.



















ప్రజలకు మంత్రి బుగ్గన నూతన సంవత్సర శుభాకాంక్షలు



బేతంచెర్ల: డోన్, ప్యాపిలి, బేతంచెర్ల మండలాల ప్రజలకు ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి 2024 నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. నూతన సంవత్సరంలో రైతులకు, వ్యాపారులకు, ఉద్యోగులకు, విద్యార్థులకు భగవంతుని కృపతో అందరికీ మేలు జరగాలని ఆకాంక్షించారు. నియోజకవర్గ కేంద్రం డోన్ పట్టణంలో ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు, బేతంచెర్ల పట్టణంలో మధ్యాహ్నం 3గంటల నుంచి ప్రజలకు అందుబాటులో ఉంటానని వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు గమనించాలని సూచించారు.

క్యాలెండర్ల ఆవిష్కరణ


క్యాలెండర్లను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే కాటసాని

బనగానపల్లె : స్థానిక శాలివాహన సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో 2024 నూతన సంవత్సర క్యాలెండర్లను ఆదివారం ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి ఆవిష్కరించారు. పట్టణంలోని ఎమ్మెల్యే కాటసాని స్వగృహం వద్ద జరిగిన ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కుమ్మరిశాలివాహన సంక్షేమ సంఘం గౌరవాధ్యక్షుడు బాబయ్య, అధ్యక్షుడు సురేష్, ప్రధాన కార్యదర్శి శివరామ్, కార్యదర్శులు నాగరాజు, రవి లక్ష్మన్న, సుబ్బయ్య, శివయ్య, సభ్యులు రామసుబ్బాయ్య, రఘురాముడు మద్దిలేటి సుధాకర్ తిమ్మరాజు, నాగేంద్ర, నాగమయ్య, భాస్కర్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ వీడి వైఎస్సార్‌సీపీలో చేరిక


కాటసాని ఓబులరెడ్డి సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరిన ముస్లిం నాయకులు

బనగానపల్లె : పట్టణంలోని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి స్వగృహంలో ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి తనయుడు, వైఎస్సార్‌సీపీ నేత కాటసాని ఓబులరెడ్డి సమక్షంలో ఆదివారం అవుకు పట్టణానికి చెందిన టీడీపీ ముస్లిం మైనార్టీ నాయకులు సలాం, హాజీ వైఎస్సార్‌సీపీలో చేరారు. సీఎం వైఎస్ జగన్ పాలన, ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి చేపడుతున్న అభివృద్ధిని చూసి వైఎస్సార్‌సీపీలో చేరామని వారు తెలిపారు. వైఎస్సార్‌సీపీ విజయానికి తమ వంతు కృషి చేస్తామని వారు పేర్కొన్నారు.

రేపటి నుంచి ' జగనన్న ఆరోగ్య సురక్ష'

డోన్ రూరల్ : మండలంలో జనవరి 2వ తేదీ నుంచి రెండవ విడత జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ప్రారంభమతుందని ఎంపీడీఓ శ్రీనివాసులు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎర్రగుంట్ల గ్రామంలో ఈ కార్యక్రమాన్ని ప్రారంభిస్తామన్నారు. వైద్య నిపుణులు ఆరోగ్య పరీక్షలు చేస్తారని, అవసరం మేరకు ఉచితంగా మందులు పంపిణీ చేస్తామన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

డోన్ పోలీసులకు ప్రశంసా పత్రాలు

డోన్ టౌన్ : ఉత్తమ సేవలు అందజేసిన డోన్ పోలీసులు జిల్లా ఎస్పీ రఘువీర్ రెడ్డి చేతుల మీదుగా నంద్యాలలో జరిగిన క్రైం రివ్యూ మీటింగ్‌లో ప్రశంసా పత్రాలు అందుకున్నారు. పట్టణ పోలీసు స్టేషన్‌లో హెడ్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న నగేష్, కానిస్టేబుళ్లు చాంద్‌బాషా, సుధాకర్‌లు లోక్ అదాలత్‌కు కక్షిదారులను ఒప్పించి రాజీ కుదర్చడంలో కీలకంగా వ్యవహరించారు. అదేవిధంగా రూరల్ పోలీసు స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న రవి, ప్రసాద్, రజాక్, వీరేష్, హసన్‌లు వివిధ కేసుల్లో ఉత్తమ ఫలితాలు సాధించారు. ఎస్పీ వీరిని అభినందిస్తూ డోన్ డీఎస్పీ శ్రీనివాసరెడ్డి సమక్షంలో ప్రశంసా పత్రాలు అందించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా వీరిని ఆదివారం పట్టణ సీఐ ప్రవీన్ కుమార్, ఎస్ఐలు శరత్‌కుమార్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, ఏఎస్ఐలు భాస్కర్, రామసుబ్బారెడ్డి, గోపాల్ తదితరులు అభినందనలు తెలిపారు.

వ్యవసాయానికి విద్యుత్ సరఫరా వేళలు

కోవెలకుంట్ల: మండలంలోని ఫీడర్ల పరిధిలో సోమవారం నుంచి వ్యవసాయ రంగానికి పగటి వేళల్లో నాణ్యమైన విద్యుత్ సరఫరా చేస్తున్నట్లు ఏఈ రామమోహన్ చెప్పారు. కోవెలకుంట్ల, కలుగొట్ల విద్యుత్ సబ్‌స్టేషన్ల కింద జోళదరాశి, భీమునిపాడు, అమడాల, గుంజలపాడు, రేవనూరు, కలుగొట్ల, కొప్పెర్ల ఫీడర్ల పరిధిలోని గ్రామాలకు ఉదయం 6 నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉంటుందన్నారు. గుళ్లదూర్తి సబ్ స్టేషన్ పరిధిలోని పొట్టిపాడు, హరివరం, కొత్తపల్లె, అల్లూరు ఫీడర్లకు సంబంధించి ఉదయం 7 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉంటుందని వివరించారు.

సంజామల: మండలంలో సోమవారం నుంచి వ్యవసాయానికి పగటి వేళల్లో తొమ్మిది గంటలు విద్యుత్ సరఫరా చేస్తున్నట్లు ఏఈ దుర్గ శ్రీనివాస్ తెలిపారు. సంజామల, ఆకుమల్ల, నొస్సం, పేరుసోముల సబ్ స్టేషన్ పరిధిలోని ఫీడర్ల విద్యుత్ సరఫరా వేళలను వివరించారు. ముక్కమల్ల, ముదిగేడు, అల్వకొండ, వసంతాపురం, కమలపూరి, గిద్దలూరు, కానాల, అక్కంపల్లె, ఆర్.లింగందిన్నె, రామిరెడ్డిపల్లె ఫీడర్లలకు ఉదయం 6 నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉంటుందని వివరించారు.

ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డికి కృతజ్ఞతలు


ఎమ్మెల్యే కాటసాని సన్మానిస్తున్న దృశ్యం

బనగానపల్లె రూరల్: జిల్లా వైఎస్సార్‌సీపీ ముస్లిం మైనార్టీ సెల్ కార్యదర్శిగా నియమిపబడిన అవుకు పట్టణం ముస్లిం పేటకు చెందిన షేక్ హుస్సేన్‌వలి ఆదివారం ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డిని కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్యే స్వగృహంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేను సన్మానించారు. షేక్ హుస్సేన్‌వలి మాట్లాడుతూ తనపై నమ్మకంతో వైఎస్సార్‌సీపీ మైనార్టీ సెల్ కార్యదర్శిగా ఎన్నిక చేసిన ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి సాయం మరువమన్నారు. కార్యక్రమంలో అవుకు పట్టణ ముస్లిం మైనార్టీ నాయకులు బెలుంబాషా, బాబు, సలాం, జాకీర్, కరిముల్లా, పోటో స్టూడియో ఖాసీం తదితరులు పాల్గొన్నారు.

మంగపల్లెలో ఉచిత వైద్య శిబిరం

సంజామల: మండల పరిధిలోని మంగపల్లె గ్రామంలో ఆదివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. పెద్దిరెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గ్రామానికి చెందిన గురురాఘవేంద్ర బ్యాంక్ కోచింగ్ సెంటర్ అధినేత డాక్టర్ పెద్దిరెడ్డి దస్తగిరి రెడ్డి ప్రతి నెలా ఉచిత వైద్యశిబిరాన్ని నిర్వహిస్తున్నారు. డాక్టర్లు గుండె, బీపీ, షుగర్, కంటి, ఊపిరితిత్తులు తదితర వ్యాదులకు వైద్య పరీక్షలకు నిర్వహించి అవసరం మేరకు ఉచితం మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో గురు రాఘవేంద్ర విద్యాసంస్థల డైరెక్టర్లు పెద్దిరెడ్డి మౌలాలి రెడ్డి, పెద్దిరెడ్డి, షెక్షావలి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రత పాటించాలి

కోవెలకుంట్ల: ప్రతి ఒక్కరూ పరిసరాల పరిశుభ్రత పాటించాలని మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ మెట్ల సరళ, ఉప సర్పంచ్ జీసీఆర్ సూర్యనారాయణరెడ్డి అన్నారు. ప్రభుత్వం సరఫరా చేసిన చెత్త కుండీలను ఆదివారం పట్టణంలోని 20 ప్రాంతాల్లో ఏర్పాటు చేయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చెత్త చెదారాన్ని కాల్వల్లో పడేయకుండా చెత్త కుండీల్లో వేయాలన్నారు.











